GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595



# క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 14-10-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




## ఐటీహబ్‌లోట్రాఫిక్‌జామ్

వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీంతో ఆఫీసులకు వెళ్లేవారు అసహనానికి గురయ్యారు. వాహనాలు ముందుకు కదలలేక పోవడంతో సమయానికి గమ్యస్థానానికి చేరుకోలేక పోయామని వాపోయారు. కిలోమీటర్ మేర వాహనాలు కిక్కిరిసిపోవడంతో రోడ్లన్నీ బ్లాక్ అయ్యాయి. గంటల తరబడి రోడ్డుపైనే వాహనాలు నిలిచిపోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## 30వ అంతస్తు నుంచి పడి టెక్కీ మృతి



నానక్‌రాంగూడలోని గోల్ఫ్ ఎడ్జ్ అపార్టుమెంట్‌లోని 30వ అంతస్తు నుంచి సాఫ్ట్‌వేర్ ఉద్యోగి పడి దుర్మణం చెందాడు. రెండు రోజుల కిందటే ఈ అపార్ట్‌మెంట్‌లో ఓ ఫ్లాట్‌ను అద్దెకు తీసుకున్న ఉప్పల భరత్(29) సూర్యాపేట జిల్లా వాసిగా గచ్చిబౌలి పోలీసులు గుర్తించారు.బెంగుళూరులోని సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తుండగా ఉద్యోగ రీత్యా హైదరాబాద్‌కు వచ్చినట్లుగా గుర్తించారు. ఈ ఘటనకు రెండు రోజుల ముందే అతడు కొత్త ఫ్లాట్‌లోకి మారడం గమనార్హం. సోమవారం జరిగిన ఈ ఘటనలో భరత్ కింద ఉన్న పార్కింగ్ ఏరియాలోని వాహనంపై పడి తీవ్ర గాయాలు కాగా స్థానికులు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లుగా వైద్యులు ధ్రువీకరించారు. మృతుడి బంధువు ఉప్పల కిషోర్ ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

### అధికారుల నిర్వహణ లోపంతో

# అసాంఘిక శక్తులకు అడ్డాగా మారిన

## కేపీహెచ్ బి ఫుట్ ఓవర్ బ్రిడ్జ్



- పనిచేయని లిఫ్టులు.. ప్రజలకు తీవ్ర అసౌకర్యం
- పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం శూన్యం
- మద్యం బాబుల మందు సీసాలతో విసుగెత్తిపోయిన స్థానిక ప్రజలు
- స్వచ్ఛ భారత్ అభియాన్ ప్రతినిధుల పర్యవేక్షణ
- సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ



**కూకట్ పల్లి, అక్టోబర్ 13 (క్రైమ్ మిర్రర్) :**

నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే రహదారిని దాటడానికి ఏర్పాటుచేసిన ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు అధికారుల నిర్వహణ లోపించడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డలుగా మారుతున్నాయి. కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలోని మలేషియన్ టౌన్‌షిప్ రెయిన్ ట్రీ పార్క్ వద్ద పాదాచారులు రోడ్డు దాటేందుకు ఏర్పాటు చేసిన ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్వహణ లోపించడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారింది. పాదచారుల భద్రత కోసం ఏర్పాటు చేసిన ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ప్రస్తుతం ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా, ప్రమాదకరంగా మారడంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

2లో



పనిచేయని లిఫ్ట్

### ప్రజల ఆవేదన..

"లిఫ్టులు పనిచేయక మనం మెట్లు ఎక్కలేం.. మందు బాటిళ్లతో బ్రిడ్జి చెత్త కుప్పగా మారింది. ఇకనైనా అధికారులు చర్యలు తీసుకోవాలి"

– స్థానికులు

### స్వచ్ఛ భారత్ అభియాన్ ప్రతినిధి

"ఫుట్ ఓవర్ బ్రిడ్జిలో శుభ్రత, లిఫ్టుల మరమ్మతులపై సంబంధిత అధికారులతో మాట్లాడాం. సమస్యను త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు."

– స్వచ్ఛ భారత్ అభియాన్ ప్రతినిధి

# నేలకొండపల్లిలో వైభవంగా బౌద్ధ మహోత్సవం

**అంతర్జాతీయ బౌద్ధ భిక్షువుల ప్రత్యేక ప్రార్థనలు.. మహాస్తూప అభివృద్ధికి ప్రణాళికలు**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలోని చారిత్రక బౌద్ధ మహాస్తూపం వద్ద మంగళవారం బౌద్ధ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ప్రపంచ శాంతి, మానవాళి శ్రేయస్సు, సౌభ్రాతృత్వం ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. వివిధ దేశాల నుంచి తరలివచ్చిన బౌద్ధ భిక్షువులు మహాస్తూపం వద్ద సామూహిక ప్రార్థనలు చేసి బౌద్ధ ధర్మ శాంతి సందేశాన్ని చాటారు.

**ఆధ్యాత్మికతతో పరవశించిన మహాస్తూప ప్రాంగణం**

బర్మా, భూటాన్, ఇండోనేషియా తదితర దేశాల నుంచి వచ్చిన బౌద్ధ భిక్షువులు, సన్యాసులు పాల్గొని బౌద్ధ ధర్మ సంప్రదాయాల ప్రకారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. 'బుద్ధం శరణం గచ్ఛామి' అనే ధర్మ సందేశంతో మహాస్తూప ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమం స్థానిక ప్రజలను, సందర్శకులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా చారిత్రక బౌద్ధ మహాస్తూప ప్రాముఖ్యత, దాని పరిరక్షణ, అభివృద్ధి, పర్యాటకంగా మరింత గుర్తింపు తీసుకురావడం వంటి అంశాలపై చర్చించారు.

**ప్రముఖుల హాజరు**

ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర్, రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, నేలకొండపల్లి మండలం అధ్యక్షుడు కొడాలి గోవిందరావు స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, విదేశీ బౌద్ధ భిక్షువులు, మేధావులు, ప్రజలు పాల్గొన్నారు.



**మహాస్తూపానికి పూర్వవైభవం తీసుకువస్తాం: కలెక్టర్ టీఎస్ దివాకర్**

నేలకొండపల్లి బౌద్ధ మహాస్తూపాన్ని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతామని జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర్ తెలిపారు. చారిత్రక ప్రాధాన్యం కలిగిన ఈ మహాస్తూపానికి పూర్వవైభవం తీసుకురావడమే లక్ష్యమని పేర్కొన్నారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని, మహాస్తూపానికి అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు తీసుకువచ్చేందుకు అవసరమైన చర్యలు చేపడతామని వెల్లడించారు. బౌద్ధ మహాస్తూప పరిరక్షణతో పాటు పర్యాటక అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా నేలకొండపల్లికి మరింత గుర్తింపు లభించే అవకాశం ఉందని ఈ కార్యక్రమం మరోసారి చాటిచెప్పింది.

# అధికారుల నిర్వహణ లోపంతో అసాంఘిక శక్తులకు అడ్డాగా మారిన కేపీహెచ్ బి ఫుట్ ఓవర్ బ్రిడ్జ్

రోడ్డు దాటలేని వృద్ధులు, మహిళలు, దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన లిఫ్ట్ చాలా కాలంగా నిరుపయోగంగా ఉందని, లిఫ్ట్ మరమ్మత్తులు చేయాలని సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన కరువైందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు ఇటు రోడ్డు దాటలేక, అటు ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నుండి వెళ్ల లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. ఇదే సమస్యను చాలాసార్లు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లిన ఫలితం లేకుండా పోయిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**అపరిశుభ్రత, అసాంఘిక కార్యకలాపాలు**

ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ మెట్లు ఎక్కి వెళ్దామంటే అక్కడ తీవ్ర అపరిశుభ్రత రాజ్యమేలుతోంది. బ్రిడ్జి పరిసరాలలో చెత్త చెదరాలు పేరుకుపోవడంతో పాటు మందు బాబులు తాగిన మద్యం సీసాలు దర్శనం ఇస్తున్నాయి. బ్రిడ్జిపై లైటింగ్ సదుపాయం లేకపోవడంతో మహిళలు, విద్యార్థినులు చీకటి పడితే అటువైపు వెళ్లాలంటేనే భయపడుతున్నారు. రాత్రి వేళల్లో గంజాయి, మద్యం సేవించే అసాంఘిక శక్తులకు ఈ బ్రిడ్జి స్థావరంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**రోడ్డు దాటుతూ ప్రమాదాలకు గురవుతున్న పాదాచారులు**

సాయంత్రం, రాత్రి వేళల్లో బస్సులు, క్యాబ్‌లలో అవతలి వైపు దిగిన మహిళలు, యువతులు ఫుట్ ఓవర్ బ్రిడ్జిని ఉపయోగించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బ్రిడ్జిపై భద్రత లేకపోవడం, చీకటిగా ఉండడంతో తప్పనిసరి పరిస్థితుల్లో రద్దీగా ఉండే ప్రధాన రహదారిని దాటుతూ ప్రమాదాలు కొని తెచ్చుకుంటున్నారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ఉన్న అధికారుల నిర్లక్ష్యం వల్ల నిరుపయోగంగా మారిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ పరిస్థితిని పరిశీలించిన స్వచ్ఛ భారత్ అభియాన్**



**ప్రతినిధులు**

మలేషియన్ టౌన్‌షిప్ రెయిన్ ట్రీ పార్క్ వద్ద ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ గత కొంత కాలంగా నిరుపయోగంగా ఉండడంతో పాటు అక్కడ నెలకొన్న సమస్యలు తెలుసుకునేందుకు స్వచ్ఛ భారత్ అభియాన్ ప్రతినిధులు ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ నెలకొన్న సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛ భారత్ అభియాన్ ప్రతినిధులు మాట్లాడుతూ ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ వద్ద నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడంతో పాటు సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ భారత్ అభియాన్ ప్రతినిధులు

సర్వ పవన్, తోట రమేష్,రేవతి,స్వర్ణ, గాయత్రి, వెంకటరమణ యాదవ్, తోట రాజశేఖర్, జగన్, స్వచ్ఛ భారత్ అభియాన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

**స్వయంగా చీపురు పట్టిన జీఎం రాధాకృష్ణ**

**మందమర్రి, అక్టోబర్ 13 (క్రైమ్ మిర్రర్):** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని సింగరేణి మందమర్రి ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ అన్నారు. ప్రత్యేక స్వచ్ఛత కార్యక్రమం--6లో భాగంగా మంగళవారం కేకే-2 బంగ్లా ఆవరణలో శ్రమదానం నిర్వహించారు. జీఎం స్వయంగా చీపురు పట్టి చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు, ఎండిన ఆకులు, పిచ్చి మొక్కలను తొలగించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, వ్యర్థాలను సక్రమంగా పారవేయాలని సూచించారు. అక్టోబర్ 31లోగా గనులు, కార్యాలయాలు, నివాస ప్రాంతాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. పాత రికార్డులు, పనికిరాని సామగ్రిని తొలగించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ (ఈఅండ్ఎం) బాలాజీ భగవతి, డీజీఎం (ఐఈడీ) కిరణ్ కుమార్, ఏఎస్‌వో మురళి, పర్యావరణ అధికారి వెంకట్ రెడ్డి, అటవీ అధికారి నవీన్, డీజీఎం (సివిల్) మదీనా భాషా, పర్చేస్ అధికారి బాబు, ఐటీ డీవై మేనేజర్ రవి, సీనియర్ పీవో సురేందర్‌తో పాటు వివిధ విభాగాల అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

## సొంత ఇంటి స్థలాన్ని గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న మార్కెట్ రోడ్డుకు ఇచ్చిన గ్రామానికి చెందిన కీర్తిశేషులు దోమలపల్లి హకీమ్ స్వామి మనువళ్లు

**క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం** సంస్థాన్ నారాయణపురం గ్రామ అభివృద్ధిలో భాగంగా సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఆధ్వర్యంలో మంగళవారం నారాయణపురం గ్రామ వాస్తవ్యులు కీర్తిశేషులు దోమలపల్లి హకీమ్ స్వామి మనువల్లు డాక్టర్ అశోక్ కుమార్ , డాక్టర్ విజయ్ కుమార్, వినోద్ కుమార్,శ్రీకాంత్,సురేష్ గ్రామ అభివృద్ధిలో భాగంగా నూతనంగా ఏర్పాటు చేయబోయే మార్కెట్ రోడ్డు కు కీర్తిశేషులు దోమలపల్లి హకీమ్ స్వామి మనువల్లు ఇంటి స్థలం సుమారుగా 371 గజాలు ఉండగా సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి దోమలపల్లి హకీమ్ మనువల్లను సంప్రదించగా గ్రామ అభివృద్ధి కోసం సొంత ఇంటి స్థలాన్ని ఇవ్వడానికి ముందుకొచ్చారు. ఈ రోడ్డు గ్రామంలోని సూర పెద్ద రాజయ్య ఇంటి పక్కన నుండి బురుజు గొడ వరకు 18 ఫీట్ల రోడ్డు మార్కెట్ కు అనుసంధానం చేస్తారు. స్వచ్ఛందంగా గ్రామ అభివృద్ధి గురించి సొంత ఇంటి స్థలాన్ని ఇచ్చినందుకు సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, గ్రామ పాలకవర్గం, గ్రామస్తుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కీర్తిశేషులు దోమలపల్లి హకీమ్ స్వామి జ్ఞాపకార్థం దోమలపల్లి హకీమ్ స్వామి ( మార్గమని) రోడ్డు అని కమాన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి . అనంతరం దోమలపల్లి హకీమ్ మనవళ్లను సన్మానించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి . ఈ కార్యక్రమంలో నారాయణపురం మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నర్సింహ, వార్డ్ సభ్యులు సూరపల్లి వెంకటేష్, బలుగూరి శివ, మండల కాంగ్రెస్ కార్యదర్శి రాచకొండ రమేష్ బాబు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల రాజయ్య, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, పల్లె ఆనంద్ గౌడ్, కారోబార్ పున్నశ్రీ యాదగిరి,కాలనీవాసులు శికిలామెట్ల ప్రభాకర్, రాములు, శివ ప్రసాద్, యువజన కాంగ్రెస్ నాయకులు కిరణ్ నాయక్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# చిన్నకాపర్తిలో నూతన గ్రంథాలయం ప్రారంభం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని గ్రంథాలయ చైర్మన్ కొండ శేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాలని, విద్యార్థులు, యువత పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు, పుస్తక పఠనంపై ఆసక్తి పెంపొందించుకునేందుకు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకొని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు కావడం సంతోషకరమైన విషయమని అన్నారు. విద్యార్థులు, యువతతో పాటు గ్రామ ప్రజలందరూ పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని, గ్రంథాలయాన్ని వినియోగించుకుంటూ విద్యా, విజ్ఞాన రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. గ్రామంలో విద్యాభివృద్ధికి, యువతకు అవసరమైన సదుపాయాల కల్పనకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో నూతన గ్రంథాలయం అందుబాటులోకి రావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఆవుల రమేష్,విపంచ ఫౌండేషన్ చైర్మన్ ఏ. శ్రీనివాస్ రెడ్డి, రుద్రరపు లక్ష్మణ్, రొండి నరసింహ, దేశపాక మధు, పల్లపు ప్రశాంత్, సత్యనారాయణ,బెల్లంకొండ రఘు,ఆకుల వెంకన్న రొండి వెంకన్న, ప్రజాప్రతినిధులు నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# ఎఫ్‌సీఐ కాలనీలో ప్రత్యేక పూజలు చేసిన యలమంచి ఉదయ్ కిరణ్..

**క్రైమ్ మిర్రర్ మియాపూర్:** ఎఫ్‌సీఐ కాలనీ పార్క్ లో ఎఫ్‌సీఐ కాలనీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ దేవి శరన్నవరాత్రి--దసరా ఉత్సవాల్లో డా. యలమంచి ఉదయ్ కిరణ్ పాల్గొన్నారు. కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు హాజరైన ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం కమిటీ సభ్యులు చంద్ర మౌళి, ఆనంద్, మహేందర్ తదితరులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రతి ఒక్కరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఈ సందర్భంగా ఉదయ్ కిరణ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయుడు, నాగిరెడ్డి, గంగాధర్, సంజయ్, శరత్, కామినేని వాసు, వంశీ, నాని, అశోక్, ప్రవీణ్, రాజశేఖర్, రత్నాచారి, వినోద్, శశి తదితరులతో పాటు కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



# బెగ్లూరులో భక్తిశ్రద్ధలతో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు

- అన్నపూర్ణమాత అవతారంలో దర్శనమిస్తున్న అమ్మవారు
- ప్రతిరోజూ ప్రత్యేక పూజలు భక్తులకు అన్నప్రసాద వితరణ
- సాయి కృష్ణమాచారి ఆధ్వర్యంలో వైభవంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి** ఓం శ్రీ మాత్రే నమః.. ఓం దుం దుర్గాయై నమః.. అమ్మవారి నామస్మరణతో బెగ్లూరు గ్రామం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో శ్రీ దుర్గామాత అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పిస్తున్నారు. నవరాత్రుల వేళ ఆలయానికి భక్తులు తరలివస్తూ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

### అన్నపూర్ణమాతగా అమ్మవారి దివ్యదర్శనం

శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో శ్రీ దుర్గామాత అమ్మవారిని మూడోసారి ప్రతిష్ఠించుకోవడం విశేషం. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈరోజు అమ్మవారు శ్రీ అన్నపూర్ణమాత దేవి అవతారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. అన్నపూర్ణమాత రూపంలో అమ్మవారిని అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అన్నదాతలను, అన్నప్రసాదాన్ని, ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టే సేవాభావాన్ని గుర్తుచేసే అన్నపూర్ణమాత రూపం భక్తుల్లో ఆధ్యాత్మిక భావనను నింపుతోంది. అమ్మవారిని దర్శించుకునేందుకు ఆలయానికి వస్తున్న భక్తులు కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ తమ కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని



ప్రార్థిస్తున్నారు. గ్రామమంతా అమ్మవారి నామస్మరణతో మారుమోగుతుండగా, ఆలయ పరిసరాలు భక్తి పారవశ్యంతో కళకళలాడుతున్నాయి.

### ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు

నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. సంప్రదాయబద్ధంగా జరుగుతున్న ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు పాల్గొంటూ అమ్మవారి కృపాకటాక్షాల కోసం ప్రార్థిస్తున్నారు. నవరాత్రుల్లో అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి ఆరాధించడం ద్వారా ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత పెంపొందిస్తున్నారు. అమ్మవారికి నిర్వహిస్తున్న పూజలు, నామస్మరణ, భక్తుల ప్రార్థనలతో ఆలయం ఆధ్యాత్మిక కేంద్రంగా మారింది. గ్రామంలోని ప్రజలు ఉత్సవాల్లో భాగస్వాములవుతూ అమ్మవారి సేవలో పాల్గొంటున్నారు.

# పదవుల కంటే పనితీరుకే ప్రాధాన్యత : మేకల ప్రమోద్ రెడ్డి

**నల్లగొండ క్రైమ్ మిర్రర్,( అక్టోబర్ 13):** నల్లగొండ జిల్లాలోని 6 అసెంబ్లీ నియోజకవర్గాలు, 33 మండలాలు, 7 మునిసిపాలిటీలు, ఒక మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని మొత్తం 1815 పోలింగ్ బూత్‌లలో పూర్తిస్థాయి యువజన కాంగ్రెస్ బూత్ కమిటీల ఏర్పాటును త్వరితగతిన పూర్తి చేయాలని నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి జిల్లా పరిధిలోని యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో యువజన కాంగ్రెస్ సమావేశాలు నిర్వహించి, మండల అధ్యక్షులకు బూత్ కమిటీల ఏర్పాటుపై స్పష్టమైన దిశానిర్దేశం చేయాలని సూచించారు. ప్రతి అసెంబ్లీ అధ్యక్షుడు తన నియోజకవర్గ పరిధిలో బూత్ కమిటీల ఏర్పాటు పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, కమిటీల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. ముఖ్యంగా మండల అధ్యక్షుల పనితీరుపై ప్రత్యేక సమీక్ష నిర్వహించాలని, సంస్థాగత కార్యక్రమాల నిర్వహణలో నిర్లక్ష్యం



వహిస్తూ, బూత్ కమిటీల ఏర్పాటులో చొరవ చూపని మండల అధ్యక్షుల వివరాలను జిల్లా కమిటీ దృష్టికి తీసుకురావాలని సూచించారు. యువజన కాంగ్రెస్‌లో పదవులు పొందిన ప్రతి నాయకుడు సంస్థాగత బలోపేతానికి కృషి చేయాల్సిన బాధ్యత ఉందని మేకల ప్రమోద్ రెడ్డి స్పష్టం చేశారు. సంస్థాగత బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించని నాయకుల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, పనితీరు ఆధారంగానే నాయకత్వానికి ప్రాధాన్యం ఉంటుందని స్పష్టం చేశారు.జిల్లావ్యాప్తంగా 1815 పోలింగ్ బూత్‌లలో పూర్తిస్థాయి కమిటీల ఏర్పాటును పూర్తి చేయడంలో అసెంబ్లీ, మండల, పట్టణ, గ్రామస్థాయి యువజన కాంగ్రెస్ నాయకులందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.. పదవుల కంటే పనితీరుకే ప్రాధాన్యం ఉంటుందని, సంస్థాగత బలోపేతం కోసం కష్టపడి పనిచేసే నాయకులకు ఎల్లప్పుడూ గుర్తింపు, అవకాశాలు ఉంటాయని మేకల ప్రమోద్ రెడ్డి స్పష్టం చేశారు..

# గాయత్రి దేవి అలంకారంలో వాసవి మాత.. ఆలయానికి పోటెత్తిన భక్తులు

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** దసరా శరన్నవరాత్రి ఉత్సవాలతో పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మూడో రోజు వాసవి మాత గాయత్రి దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆలయం భక్తజనసంద్రమైంది. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో కుంకుమార్చనలు, భగవద్గీత, హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తుల కోసం తంబోలా ఆటలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. నవరాత్రి ఉత్సవాలకు విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్ జూలూరు రమేష్ బాబు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా సుమారు 3 వేల మందికి అన్నదానం నిర్వహించినట్లు వెల్లడించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వసతి సదుపాయాలు కల్పించినట్లు పేర్కొన్నారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కల్మిచర్ల గోపాల్ వివిధ కార్యక్రమాల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కోశాధికారి గుబ్బ కిషన్, వాస మనీష్, బాదం రాఘవేందర్, పట్టణ సంఘం అధ్యక్షుడు వాస శేఖర్, చిగుళ్లపల్లి శ్రీధర్, గుగ్గిళ్ల శంకర్, దాచేపల్లి మనోహర్, పోలా సురేందర్, మహిళా సంఘం అధ్యక్షురాలు గోవిందు మౌనిక, కల్మిచర్ల స్వాతి తదితరులతో పాటు ఆర్యవైశ్యులు, వాసవి క్లబ్ సభ్యులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎల్‌నినో ప్రభావం , తీవ్ర నీటి కొరతతో ఎండిపోతున్న వరిచేలకు 18 గంటల నాణ్యమైన విద్యుత్ ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలి

o విద్యుత్ చార్జీల పెంపుదాలను ఉపసంహరించుకోవాలి

o సీపీఎం డిమాండ్

**క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:** రాష్ట్రంలో ఎల్‌నినో తీవ్ర ప్రభావం, కరెంట్ కోతల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వెంటనే నాణ్యమైన 18 గంటల కరెంటును రైతాంగానికి అందించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యుత్ చార్జీలను పెంచాలన్న ప్రతిపాదనను ప్రభుత్వము వెంటనే విరమించుకోవాలని సూచించారు. మంగళవారం సీపీఎం భువనగిరి మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ (ఙజు) కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం అధికారులకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ వానాకాలం ముగింపు దశకు వస్తున్నా వర్షాభావం వల్ల భూగర్భ జలాలు అడుగంటి బోర్లు ఎండిపోయి సాగు నీరు అందక వరిచేలు కళ్లముందే ఎండిపోతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి సంక్షోభ సమయంలో రైతులకు అండగా నిలవాల్సింది పోయి అప్రకటిత కరెంట్ కోతలతో ప్రభుత్వం రైతులను మరింత గోస పెడుతోందని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వము వెంటనే స్పందించి 18 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను అందించి ఎండిపోతున్న పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఎల్‌నినో దెబ్బకు నీటి వనరులు లేక, కరెంట్ లేక రైతులు అల్లాడుతుంటే ఇంకో వైపు ప్రజలపై చార్జీల భారం మోపడం దుర్మార్గమన్నారు. తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్‌సీ) ఇటీవల డిస్కమ్‌లకు రూ. 7,635 కోట్లు ట్రూ-అప్



చార్జీల రూపంలో వసూలు చేసుకోవడానికి అనుమతి ఇచ్చిందని వారు పేర్కొన్నారు. ఇందులో వ్యవసాయ విద్యుత్ భారమైన రూ. 2,215 కోట్లను రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తున్నప్పటికీ, మిగిలిన రూ. 5,420 కోట్ల అదనపు భారాన్ని గృహ, వాణిజ్య వినియోగదారులపై నెట్టడం దారుణమన్నారు. విద్యుత్ సంస్థలు గత కొన్ని సంవత్సరాలుగా విదేశీ బొగ్గు, ఇంధన ధరల వల్ల నష్టపోయిన మొత్తాన్ని ఇప్పుడు సామాన్య ప్రజలపై బలవంతంగా రుద్దుతున్నారని మండిపడ్డారు. ఈ చార్జీల పెంపు వల్ల ప్రధానంగా పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్రంగా నష్టపోతాయని, రాబోయే బిల్లుల నుంచే ఈ భారం పడనుందని తెలిపారు. నవంబర్ బిల్లులో యూనిట్‌కు 30 పైసలు అదనంగా వసూలు చేయనున్నారని, డిసెంబర్ బిల్లు నుండి యూనిట్‌కు మరో 50 పైసలు అదనంగా పెంచనున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఎల్‌నినో సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకుని యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని, కరెంట్ కోతలను అరికట్టి సాగునీటి కొరత లేకుండా చూస్తూ, విద్యుత్ చార్జీల పెంపును వెనక్కి తీసుకోవాలని లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ప్రజాపోరాటాలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

# వెంగళాయిపేట గ్రామ భవన నిర్మాణ కార్మికుల వినతి

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సానుకూల స్పందన

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** పెగడపల్లి మండలం వెంగళాయిపేట గ్రామంలోని భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక భవన నిర్మాణ కార్మికుల సంఘ భవనాన్ని ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో కార్మికులు ముందుకు వచ్చారు. ఇందులో భాగంగా తమ సంఘానికి భవన నిర్మాణం కోసం రెండు గుంటల ప్రభుత్వ భూమిని కేటాయించాలని కోరుతూ 15 రోజుల క్రితం తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు. కార్మికుల వినతిపై మంత్రి సానుకూలంగా స్పందించి, పెగడపెల్లి మండల ఎమ్మార్వో శ్రీ నిజాముద్దీన్ కు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ మేరకు మంగళవారం ఎమ్మార్వో వెంగళాయిపేట గ్రామానికి చేరుకుని, సంబంధిత అధికారులతో కలిసి భూమిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోకెనపల్లి గోపాల్, ఎమ్మార్వో నిజాముద్దీన్, ఆర్ఐలు జమున, శ్రీనివాస్, జిపిఓ అజముద్దీన్, సర్వేయర్ తనుజ రాణి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కడారి తిరుపతి, వార్డు సభ్యులు ఐతరవేణి గంగాధర్, తోట గంగయ్య. భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షులు రాచర్ల నరేష్, కార్మికులు రవి, జలంధర్, మాజీ అంబేద్కర్ ప్రెసిడెంట్ సుంకె ప్రకాశ్, రామంచె నర్సయ్య, శ్రీరాం పోచయ్య తదితరులు పాల్గొన్నారు.





# గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు ప్రతి ఒక్కరి బాధ్యత

వెంకటరమణ కాలనీలో ఫామ్-18 పంపిణీ.. బీజేపీ నేతల అవగాహన

**ఎల్బీనగర్ అక్టోబర్ 13 (క్రైమ్ మిర్రర్):** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీఎన్నికల్లో ప్రతి పట్టభద్రుడు ఓటు హక్కును వినియోగించుకునేలా ముందుగా ఓటరుగా నమోదు చేసుకోవాలని బీజేపీ సీనియర్ నాయకులు జక్కిడి ప్రభాకర్ రెడ్డి కోరారు. భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు ఆయన ఆధ్వర్యంలో, వనస్థలిపురం కిసాన్ మోర్చా అధ్యక్షుడు దేవ శ్రీనివాస్ రెడ్డి సమన్వయంతో వెంకటరమణ కాలనీలోఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలోని పట్టభద్రులను కలిసి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు సంబంధించిన ఫామ్--18ను అందజేశారు. ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ,అర్హులైన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా తన పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించు కోవాలంటే ముందుగా ఓటరు నమోదును పూర్తి చేసుకోవాలని నాయకులు సూచించారుకాలనీలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ విషయంపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఇంటింటా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గంగాపురం రామాం జనేయులు,డివిజన్ ఓబీసీ అధ్యక్షుడు అనిల్ కుమార్ గౌడ్, కోశాధికారి అశోక్ కుమార్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమంలో పాల్గొనడం జీవితంలో మర్చిపోలేని అనుభవం

o తెలంగాణ ఉద్యమకారుడు పెద్దగోని రమేష్ గౌడ్



**క్రైమ్ మిర్రర్,యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:** నాడు తెలంగాణ ఉద్యమ కాలంలో తెలంగాణ ఉద్యమానికి ఆకర్షితులై మునుగోడు నియోజకవర్గం విద్యార్థులను తెలంగాణ ఉద్యమం పైన చైతన్య పరుస్తూ,తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో లాఠీ దెబ్బలు, కేసులను ఎదుర్కొని, జైలు జీవితం గడిపి,ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని రాష్ట్ర ఏర్పాటులో భాగస్వామ్యమైన తెలంగాణ ఉద్యమకారుడు పెద్దగోని రమేష్ గౌడ్ భువనగిరి సబ్ జైలు సూపరిండెంట్ ద్వారా ఈనెల మూడవ తేదీన రిమాండ్ సర్టిఫికెట్ అందుకున్న సందర్భంగా పెద్దగోని రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనడం తన జీవితంలో మర్చిపోలేని అనుభవం అని, విద్యార్థి దశ నుంచి తెలంగాణ ఉద్యమంలో క్రియాశీల కీలకపాత్ర వహించడం తన అదృష్టంగా భావిస్తున్నానని రమేష్ గౌడ్ తెలియజేశారు.

# ఓట్లు తొలగించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం

o రాజ్యాంగం కల్పించిన హక్కులను ఖూనీ చేస్తున్న బిజెపి

o మరో స్వాతంత్ర్య పోరాటానికి విద్యార్థులు యువకులు సన్నద్ధం కావాలి.

o ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కేంద్ర జి ఎస్ టి కార్యాలయం ముట్టడి ఉద్రిక్తత విద్యార్థి యువజన సంఘాల నాయకుల అక్రమ అరెస్ట్

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** దేశ ప్రజలు ఓటు హక్కును కాపాడుకునేందుకు జరుగుతున్న పోరాటం మరో స్వాతంత్రం ఉద్యమం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ఇటికాల రామకృష్ణ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి చింతల రమేష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక మంగళవారం ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఖమ్మం జిల్లా సమితుల ఆధ్వర్యంలో స్థానిక వీడియోస్ కాలనీలోని కేంద్ర జిఎస్టి కార్యాలయం ముట్టడి ఉద్రిక్తత విద్యార్థి యువజన సంఘాల నాయకుల అరెస్టు చేసి టూ టౌన్ పోలీస్ స్టేషన్కు తరలింపు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ప్రధాన కమిషన్ జ్ఞానేశ్ కుమార్ బిజెపి ఏజెంట్గా వ్యవహరిస్తూ ఏకపక్ష నిర్ణయాలతోని సర్ ప్రక్రియ ద్వారా దేశవ్యాప్తంగా 13 కోట్ల ఓట్లు తొలగించడం రాజ్యాంగం ప్రజాస్వామ్యస్ఫూర్తికి విరుద్ధమన్నారు. ఢిల్లీలో ఓట్ల చోరీని నిరసిస్తూ శాంతియుతంగా ప్రజాస్వామ్యబద్ధంగా ధర్నా చేస్తున్న వామపక్ష పార్టీలు వామపక్షా విద్యార్థి యువజన సంఘాలు ప్రజాస్వామిక వాదులు ప్రజాతంత్ర వాదులును అక్రమ అరెస్టులు చేయడం రాజ్యాంగ హక్కులను హరించడమే అన్నారు. ప్రశ్నిస్తున్న గొంతులను నొక్కే ప్రయత్నం తగదన్నారు. తక్షణమే జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయకపోతే ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో మరో స్వాతంత్ర్య ఉద్యమం తలపిస్తుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మడుపల్లి లక్ష్మణ్, బూర మనోజ్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు మామిళ్ళ శ్రీనాథ్ రెడ్డి. ఏఐవైఎఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి మద్దోజు శ్రావణ్ జిల్లా నాయకులు కిరణ్ ఉమా భీమేష్ భాను ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉగ్గం సురేష్ సందేశ్ పవన్ గణేష్ కోటి సమీర్ తేజ ఉదయ్ నరేందర్ శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.





## శిల్పారామంలో అలరించిన కథక్, కూచిపూడి నృత్యాలు

**క్రైమ్ మిర్రర్ మాదాపూర్:** శిల్పారామం మాదాపూర్ లో బతుకమ్మ పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను ఎంతగానో అలరించాయి. మహిళా సిబ్బంది బతుకమ్మలను పేర్చి సాయంత్రం సందర్శకులతో కలిసి బతుకమ్మ ఆట ఆడారు. శ్రీమతి అర్చన మిశ్ర శిష్య బృందం కథక్ నృత్యంలో గణేష్ వందన, గురువందన, జగత్ జనని, దుర్గా స్తుతి, కాళీ ద్రుపద్, చతురంగ్ అంశాలను కళాకారులు మోనిషిత, వంశీ కృష్ణ, అనూష, రితిక, ఇషని, ఆకాంక్ష, పాయల్, నిత్య, దృశ్య, వీరాజైన్ తదితరులు ప్రదర్శించారు. శ్రీమతి ప్రవల్లిక శిష్య బృందం కూచిపూడి నృత్యంలో పూర్వరంగం, అంబే జగదాంబ, సూర్యాష్టకం, అమ్మ నీరాజనం, మామవతు శ్రీ సరస్వతి, తరంగం, జతిస్వరం అంశాలను నక్షత్ర, సహస్ర, హంసిని, యుక్త, ఆరాధ్య, అవర్ణిక, ధరణి, చిన్మయి తదితరులు ప్రదర్శించి మెప్పించారు.

## లక్ష్మీగూడా హౌసింగ్ బోర్డు కాలనీలో ఫ్లిప్‌కార్ట్ రైడర్‌పై దాడి.. నిందితుడు రాజేష్‌పై కేసు నమోదు!

**గండిపేట్, : క్రైమ్ మిర్రర్:** మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మీగూడా హౌసింగ్ బోర్డు కాలనీలో చదువుకుంటూ ఫ్లిప్‌కార్ట్ రైడర్‌గా పనిచేస్తున్న మణికంఠ అనే యువకుడిపై ప్లాస్టిక్ వ్యాపారి రాజేష్ అండ్ గ్యాంగ్ దారుణంగా దాడి చేసిన ఘటనపై స్థానికంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ ఘటనను మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్‌వో సి.హెచ్. శ్రీనివాస్ సీరియస్‌గా పరిగణించారు. పేద విద్యార్థిపై పది మందితో కలిసి దాడి చేసిన ప్రధాన నిందితుడు రాజేష్‌తో పాటు ఈ ఘటనలో బాధ్యులైన అందరిపై పోలీసులు తక్షణమే ఎఫ్ఐఆర్ (ఖ్×=) నమోదు చేశారు. చట్టాన్ని చేతిలోకి తీసుకుని దౌర్జన్యాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, అందరిపై చట్టపరమైన కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకుంటామని ఎస్ హెచ్‌వో స్పష్టం చేశారు. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా 'మార్వాడీ గో బ్యాక్' ఉద్యమం చర్చనీయాంశంగా మారిన తరుణంలో.. స్థానిక తెలుగు యువకుడిపై ఇతర ప్రాంతాల నుంచి వచ్చి వ్యాపారాలు చేసుకుంటున్న వ్యక్తులు మూకదాడికి తెగబడటం తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనపై ప్రముఖ తెలంగాణ ఉద్యమకారుడు తెలంగాణ శ్యామ్ స్పందించి రంగంలోకి దిగారు. నిరుపేద విద్యార్థికి అన్యాయం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించడంతో ఈ అంశం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పరిణామాల నేపథ్యంలో చుట్టుపక్కల నివసిస్తున్న స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. కాలనీలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు, రౌడీయిజానికి తావులేకుండా ప్రజలకు ప్రశాంతమైన వాతావరణాన్ని అందిస్తామని పోలీసులు తెలిపారు. గతంలో కాలనీలో పర్యటించి ఇచ్చిన హామీ మేరకు శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని అధికారులు వెల్లడించారు. పోలీసుల తక్షణ స్పందన పట్ల స్థానిక నివాసితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# నిరుద్యోగ యువతకు ఉపాధి భరోసా..

**ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్ డ్రైవ్**

**మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రోత్సాహం..**

**ఉద్యోగ కల్పనే లక్ష్యంగా సుంకిరెడ్డి కృషి**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (ఆమనగల్లు):** గ్రామీణ ప్రాంతాల నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రత్యేక చొరవతో నిర్వహిస్తున్న జాబ్ డ్రైవ్‌లు విజయవంతంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఆమనగల్లులోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో నిర్వహించిన 25వ జాబ్ డ్రైవ్‌కు 600 మందికి పైగా నిరుద్యోగ యువతీ యువకులు హాజరుకాగా, 347 మంది ఇంటర్వ్యూ ప్రక్రియను పూర్తి చేసుకున్నారు.. ఈ సందర్భంగా వివిధ కంపెనీల ప్రతినిధులు మాట్లాడుతూ.. గ్రామీణ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. కంపెనీలతో సమన్వయం చేసుకుంటూ అభ్యర్థుల అర్హతలు, నైపుణ్యాలకు అనుగుణంగా ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ఆయన చేస్తున్న ప్రయత్నాలు నిరుద్యోగులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ, అర్హతలు ఉన్నప్పటికీ సరైన ఉద్యోగ అవకాశాలు లభించక అనేకమంది యువత ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అలాంటి



వారికి కంపెనీల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించి, వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చడమే ఐక్యత ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మహిళలు ఉద్యోగాలు పొందుతూ ఆర్థిక స్వావలంబన సాధించేలా ప్రోత్సహించడంతో పాటు, యువతీ యువకులకు వారి అర్హతలకు తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. తమ ప్రయత్నాలకు సహకరిస్తున్న వివిధ కంపెనీల ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రముఖ కంపెనీ హెచ్‌ఆర్ హెడ్ నిక్, కంపెనీ మేనేజర్ వీర, హెచ్‌ఆర్ మహేష్, సోర్సింగ్ పార్ట్‌నర్ ఎల్‌వీన్ కౌశిక్, వివిధ కంపెనీల ప్రతినిధులు జగన్, లక్ష్మణ్, పావని, శిరీష, నితీష్‌తో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, చంద్రశేఖర్, కొండల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## చండూరు మార్కండేశ్వర స్వామి ఆలయంలో అన్నపూర్ణ దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీరాజరాజేశ్వరమాత

**పట్టువస్త్రం సమర్పించిన**

**మాస్టర్ వీవర్ యేశాల హరీష్(పద్మావతి హ్యాండ్లూమ్స్)**

**చండూరు,క్రైమ్ మిర్రర్:** చండూరు మర్కండేయ ఆలయంలో మంగళవారం మూడవరోజు అమ్మవారు అన్నపూర్ణ దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. పూజా కర్తలు పద్మశాలీ సంఘం గౌరవ అధ్యక్షుడు పులిపాటి ప్రసన్న-ప్రమీల దంపతులు. అమ్మవారికి ఇక్కత్ పట్టు చీరెను మాస్టర్ వీవర్ యేశాల హరీష్ (పద్మావతి హ్యాండ్లూమ్స్) సమర్పించారు. అన్న ప్రసాద వితరణ దాత చెరిపల్లి భిక్షమయ్య-శోభ దంపతులు, వారి కుమార్తె డా. హరిణి. నవరాత్రిలలో కంకణదధారులకు అన్నప్రసాద దాత కర్నాటి విద్యాసాగర్-కరుణశ్రీ, నిత్య పులిహోర సమర్పణ జులూరు కృష్ణయ్య-పద్మ, ఇక్కత్ చీరల దాతలు గంజి యాదగిరి-యశోద,జులూరు ఆంజనేయులు-పద్మ, జులూరు శ్రీనివాసులు-సునీత, చిలుకూరి శ్రీనివాసులు-రాధిక, పగిడిమర్రి శ్రీనివాసులు-జయలక్ష్మి, చిలుకూరి నర్సింహ్మా-లక్ష్మమ్మ, చెరపల్లి అంజయ్య-యాదమ్మ, కలిమికొండ మహేష్-గిరిజ, పద్మావతి హాండ్లూమ్స్(యేశాల హరీష్, నవరాత్రిలలో నిత్యపూల దండల దాతలు గుర్రం భిక్షమయ్య, కోమటి వీరేశం, అర్చక దాత పాల్వాయి స్రవంతిరెడ్డి,హోమ సామగ్రి దాత కోడి వెంకటేశం-కళమ్మ, పూజా సామాగ్రి దాత జులూరు శేఖర్-వరలక్ష్మి, అమ్మవారికి నిత్య లడ్డూల దాతలు ఏలె శ్రీనివాసులు, కోడి శివశంకరవస్త్రరూపేణ దాతలు కటకం రమేష్, ఏలె శ్రీనివాసులు, జులూరు వెంకటేశం, పూజా కార్యక్రమంలో పాల్గొను భక్తులు ఉత్సవ కమిటీ వద్ద పేరు నమోదు చేసుకోవాలని ఆలయ ఛైర్మన్ రావిరాల నగేష్ తెలిపారు. అలాగే అమ్మవారి చీరల వేలం పాటలో ఆసక్తి గల భక్తులు తమ పేరును ఫోన్ నెం. 9985041123, 8885440002, 9885751117, 8142246328లకు సంప్రదించాలని తెలిపారు.



## ఖమ్మం 36 డివిజన్ రజక వీధి మెగా డైమండ్ యూత్ కమిటీ వారి ఆధ్వర్యంలో దేవి శరన్న రాత్రి ఉత్సవాలు

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం 36 డివిజన్ రజక వీధి మెగా డైమండ్ యూత్ కమిటీ వారి ఆధ్వర్యంలో దేవి శరన్న రాత్రి ఉత్సవాలు లో భాగంగా ఘనంగా అమ్మవారికి అలంకారాలు పూజలు చేస్తూ ఈరోజు అన్నపూర్ణదేవి అలంకారం మహోత్సవంలో భాగంగా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ చిరుమామిళ్ళకి చిరుమామిళ్ల రవి కిరణ్ శ్రీ కొత్త వెంకటేశ్వరరావు పసుమర్తి రామ్మోహన్రావు మాటేటి కిరణ్ పిల్లుట్ల కృష్ణ మరియు కమిటీ సభ్యులు పిలుట్ల వెంకన్న గూడెపు నాగరాజు కన్నన్ శరవన్ బాతు రాజు నవీన్ కుమార్ చల్లా రాకేష్ పిల్లుట్ల రామ్ చరణ్ సీతాలం సత్యసాయి వెలిశాల వెంకటేష్ తాళ్లూరు కళ్యాణ్ గరిడేపల్లి రాజేష్ ఆళ్ల కిరీటి బలరాం యాదవ్ పవన్ యాదవ్ గంధం సాయిరాం చెల్లా మురళీకృష్ణ కుమ్మరి కుంట్ల వంశీ తాళ్లూరు ఉపేందర్ నేరెళ్ల శివ మారోజు సందీప్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు





## సిరికొండ మధుసూదనాచారికి కంజర్ల కృష్ణమూర్తి చారి జన్మదిన శుభాకాంక్షలు

**క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి:** తెలంగాణ తొలి శాసనసభ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి జన్మదినం సందర్భంగా కంజర్ల కృష్ణమూర్తి చారి ఆయనను కలిసి ఘనంగా సత్కరించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో, ప్రజాసేవలో మధుసూదనాచారి చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. ఆయన ఆయురారోగ్యాలతో మరిన్ని పుట్టినరోజులు జరుపుకుంటూ, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కృష్ణమూర్తి చారి ఆకాంక్షించారు.

## 108 ప్రసాదములతో అమ్మవారికి నివేదన

**అన్నపూర్ణ దేవిగా అమ్మవారి దర్శనం**



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల పట్టణంలోని శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుచున్నాయి. గులాబి ఎరుపు వస్త్రంలో మంగళవారం అమ్మవారు శ్రీ అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. 108 రకముల ప్రసాదములతో విశేషంగా అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ ఛైర్ పర్సన్ పందిరి గీత రమేష్ విచ్చేశారు. మహిళ భక్తులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరై కుంకుమ పూజలు జరిపారు. ఆలయ అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ అర్చకత్వంలో పూజాదికాలు జరిగాయి. దేవస్థానం కమిటీ డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, రుద్రారపు లింగస్వామి, జిట్టా సాయిలు, బెలిదె సత్యనారాయణ, ఏళ్ల మాధవి బయ్యన్న, కుమ్మర దేవి రవి, ఆలయ అధికారి ఏనుగు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. 108 చీరలతో అమ్మవారి అలంకరణ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నాలుగవ రోజు, బుధవారం అమ్మవారు శ్రీ మహా చండీ దేవిగా దర్శనమిస్తారని ఆలయ కమిటీ ఛైర్మెన్ మారగోని ఆంజనేయులు గౌడ్ తెలిపారు. 108 రకముల చీరలతో అమ్మవారి అలంకరణ జరుగుతుందని అన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య...!



**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండలం రంగదామినిపల్లి గ్రామానికి చెందిన నర్రా రాజిరెడ్డి (55), తండ్రి మల్లారెడ్డి (రెడ్డి - గుడేటి కాపు), వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నాడు. వ్యవసాయంలో నష్టాలు రావడం, అప్పుల భారం పెరగడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం 10:00 గంటల సమయంలో తన ఇంట్లోనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని భార్య నర్రా మంగ ఫిర్యాదు మేరకు గొల్లపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# బుద్వేల్‌లో వైభవంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

**గాయత్రీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు**

**గండిపేట్, : క్రైమ్ మిర్రర్:** అత్తాపూర్ సర్కిల్ పరిధిలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, వైభవంగా కొనసాగుతున్నాయి. బుద్వేల్ రైల్వే స్టేషన్‌లోని కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన అమ్మవారు నవరాత్రి ఉత్సవాల్లో రెండో రోజు గాయత్రీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. గాయత్రీ దేవి రూపంలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా ఉదయం వేదపండితుల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. వేదమంత్రాల నడుమ జరిగిన పూజా కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం భక్తిమయంగా మారింది. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, తమ కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి



ప్రత్యేక పూజలు నిర్వహిస్తుండటంతో భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహం నెలకొంది. ఉత్సవాల సందర్భంగా కమ్యూనిటీ హాల్ పరిసరాలు సందడిగా మారగా, అమ్మవారి దర్శనంతో భక్తులు ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు. భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న ఈ ఉత్సవాలతో బుద్వేల్ ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో కమిటీ యువకులు, భక్తులు పాల్గొన్నారు.

# పులిమామిడిలో 30 ఎకరాల సీలింగ్ భూములపై బడాబాబుల కబ్జా...?

- పేదల భూముల్లో ఫామ్ ల్యాండ్స్ ముసుగులో అక్రమ నిర్మాణాలు...
- పట్టించుకోని రెవెన్యూ, పోలీసు యంత్రాంగం --- స్థానిక నేతల అండదండలు
- పలుమార్లు ఫిర్యాదు చేసిన అధికారుల పట్టింపు లేదు --- రైతుల ఆవేదన..!

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** రంగారెడ్డి జిల్లా: కందుకూరు మండలం పులిమామిడి రెవెన్యూ పరిధిలోని పెద్దమ్మతండా గ్రామంలో కోట్ల విలువైన ప్రభుత్వ సీలింగ్ భూములు కబ్జాకు గురవుతున్నాయి.

**అసలేం జరుగుతోంది?**

సర్వే నంబర్లు 74, 75, 77 లలో ఉన్న సుమారు 30 ఎకరాల సీలింగ్ భూమిని గత ప్రభుత్వాలు నిరుపేదలైన ఏ. జంగయ్య, జి. లక్ష్మమ్మ, చాకలి భిక్షపతి, నర్సింహ్మ, మహ్మద్ సాబేర్, మోహినుద్దీన్, సలీమాబీ, భాగ్యమ్మ, బాల్ రాజ్, అడ్డివయ్య తదితరులకు పట్టాలు ఇచ్చింది. 77 సర్వే నంబర్ లో ఖరీజు ఖాతా పేరున ప్రభుత్వ భూమి కూడా ఉంది. ఈ పేదల భూములను కారుచౌకగా కొట్టేసిన కొందరు బడాబాబులు కె పి ఆర్ ఫామ్ వ్యాలీ పేరుతో ఫామ్ ల్యాండ్స్, ఫామ్ హౌజ్ లు, గెస్ట్ హౌజ్ లు నిర్మిస్తున్నారు. స్థానిక నాయకుల అండతో పక్కనే ఉన్న సర్వే నం.68 పట్టా భూమి గోడలను ధ్వంసం చేసి, రాత్రికి రాత్రే టిప్పర్లు, హిటాచీలతో మట్టిని



తరలించి సీలింగ్ భూముల్లో అక్రమంగా రోడ్లు వేసి నిర్మాణాలు చేపడుతున్నారని పట్టా భూమి యజమానులు ఆరోపిస్తున్నారు.

**ఫిర్యాదు చేసినా పట్టింపు లేదు:**

ఈ అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్న పూర్ణచంద్రారెడ్డి, కె. సంతోష్, కె.మోహన్ లపై కందుకూరు పోలీసులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని బాధితులు వాపోతున్నారు. కోట్ల విలువైన సీలింగ్ భూముల్లో బడాబాబులు ఎలా పాగా వేశారు? అక్రమాలకు అడ్డుకట్ట వేయడంలో రెవెన్యూ యంత్రాంగం ఎందుకు మౌనం వహిస్తోంది? ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# రాముడి పేరు ఉచ్చరించే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదు

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ అంటేనే ముస్లింల పార్టీ అని ముస్లింలు అంటేనే కాంగ్రెస్ అని రాముడు సంపన్నుల పార్టీ అని అందుకే బిజెపి జై శ్రీరామ్ అంటుందని శివుడు పేదల పార్టీ అని అందుకే బిజెపి హర హర మహాదేవ అనదని హిందువులకు తినితాగే వారికి ఒక దేవుడు పెళ్లి కాని వారికి ఒక దేవుడు ఇద్దరు పెళ్ళాలు ఉన్న వారికి ఒక దేవుడు అంటూ హిందూ దేవి దేవతలను అవహేలన చేసే విధంగా మాట్లాడి కోట్లాది హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా చేసిన వ్యాఖ్యలు మరిచిపోక ముందే కాంగ్రెస్ అంటే రాముడు బీజేపీ అంటే రావణుడు అని సంబోధించడం చూస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మతి భ్రమించినట్టు ఉందని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. 500 ఏళ్ల నాటి కోట్లాది హిందువుల స్వప్నం సాకారమయి 2024లో అయోధ్యలో భవ్యమైన దివ్యమైన రామ మందిరం నిర్మాణం పూర్తయి బాల రాముడి ప్రాణ ప్రతిష్ట జరిగే కార్యక్రమానికి శ్రీ రామ క్షేత్ర ట్రస్టు తరఫున కాంగ్రెస్ అగ్ర నాయకులకు ఆహ్వానం అందిస్తే మాది సెక్యులర్ పార్టీ మేము బాల రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరు కాబోమని తెగేసి చెప్పిన కాంగ్రెస్ పార్టీకి రాముడి గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఓటు బ్యాంకు రాజకీయాల కోసం నన్ను రేవంతోద్దీన్ అని పిలిచినా పరవాలేదు అని చెప్పిన తరువాత హైదరాబాదులో వరసగా హిందూ దేవాలయాలపై దాడులు పెరిగాయని హిందూ దేవి దేవతలను దూషిస్తూ అన్య మతస్తులు మాట్లాడితే నోరు మెదపని ముఖ్యమంత్రి పక్క రాష్ట్రానికి పోయి రాముడు కాంగ్రెస్ అని మాట్లాడడం



విడ్డూరంగా ఉందన్నారు. రాముడు లేనప్పుడు రామాయణం లేనప్పుడు రావణుడు ఎక్కడి నుంచి వచ్చాడో సమాధానం చెప్పాలన్నారు. గంగానదిలో స్నానం చేస్తే దరిద్రం పోతుందా అని ఒకరు హిందూ దేవి దేవతలు హింసా వాదులని అందుకే వారి చేతుల్లో మారణాయుధాలు ఉంటాయని మరొకరు రాముడి అక్షింతలు రేషన్ బియ్యం అని ఒకరు రాముడు బిజెపి వాళ్లకు ఏమైనా చిన్నయ్య అవుతాడా సీతమ్మ ఏమైనా చిన్నమ్మ అవుతుందా నేను పాకిస్తాన్ ను ప్రేమిస్తా అని మరొకరు వ్యంగ్యంగా మాట్లాడిన కాంగ్రెస్ నాయకుల డీఎన్ఏలోనే దేశభక్తి,దైవభక్తి లేదని చరిత్రను, ఇతిహాసాలను,వేదాలను పరిహసించి మాట్లాడే కాంగ్రెస్ పార్టీకి హిందూ దేవి దేవతల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. ఈసమావేశంలో బిజెపి మండల అధ్యక్షుడు పల్లె మోహన్ రెడ్డి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గంగుల కొమురెల్లి మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు చింతకింది అనసూయ మండల ప్రధాన కార్యదర్శి కొత్తూరి బాబు తదితరులు పాల్గొన్నారు..



## అల్విన్ కాలనీ సర్కిల్‌లో అభివృద్ధి పనులను పరిశీలించిన కమిషనర్ సృజన...

క్రైమ్ మిర్రర్ సైబరాబాద్: సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కూకట్‌పల్లి జోన్ పరిధిలోని అల్విన్ కాలనీ సర్కిల్‌లో ఉదయం క్షేత్రస్థాయి పర్యటన చేశారు. షామ్షిగూడ, ఆల్విన్ కాలనీ, భాగ్యనగర్ కాలనీ, వివేకానంద నగర్ తదితర ప్రాంతాల్లో జరుగుతున్న స్టార్మ్ వాటర్ డ్రెయిన్, సీసీ రోడ్లు, పార్కులు, శ్మశానవాటికల అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. పనులను సకాలంలో పూర్తి చేసి, నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్, ఎస్‌ఈ, ఏసీపీ, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

## అనధికార నిర్మాణాలపై సీఎంసీ కొరడా.. 16 కూల్చివేతలు...



క్రైమ్ మిర్రర్ సైబరాబాద్: సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సిఎంసీ ) పరిధిలోని మూడు జోన్లలో అనధికార నిర్మాణాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు నిర్వహించారు. తనిఖీల్లో 15 అనధికార నిర్మాణాలను గుర్తించి, 16 నిర్మాణాలను కూల్చివేసి, 2 నోటీసులు జారీ చేశారు. శేరిలింగంపల్లి జోన్‌లో 5, కూకట్‌పల్లి జోన్‌లో 4, కుత్బుల్లాపూర్ జోన్‌లో 7 నిర్మాణాలను కూల్చివేసినట్లు అధికారులుతెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి : సర్పంచ్ లింగయ్య

మునుగోడు క్రైమ్ మిర్రర్: మునుగోడు మండల పరిధిలోని చొల్లేడు శివాలయంలో దుర్గామాత కమిటీ ఆధ్వర్యములో దేవి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం రోజు అమ్మవారు అన్నపూర్ణాదేవిగ భక్తులకు దర్శనం ఇచ్చారు..సర్పంచ్ కదిరే లింగయ్య పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు..రాత్రి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించి భక్తులకు స్వతగ వడ్డించి భక్తిని చాటుకున్నారు..ప్రతి ఒక్కరు భక్తిని అలవర్చుకోవాలని, అమ్మవారి అనుగ్రహంతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు..కమిటీ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఇంద్రేశం గెలాక్సీ అపార్ట్‌మెంట్‌లో రూ.11.11 లక్షల విద్యుత్ చోరీ

**గుర్తించిన విద్యుత్ విజిలెన్స్ అధికారులకు అడ్డంకులు**

**విజిలెన్స్ అధికారులపై సొంత శాఖ వారే ఒత్తిళ్ల ఆరోపణలు**

**ఉన్నత స్థాయి విచారణకు ప్రజా సంఘాల డిమాండ్**



పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 13: విద్యుత్ దొంగతనాలను అరికట్టేందుకు తనిఖీలు నిర్వహిస్తున్న విజిలెన్స్ అధికారులకు జిల్లా స్థాయిలో కొందరు ఉన్నతాధికారుల నుంచి సహకారం అందడం లేదనే ఆరోపణలు సంగారెడ్డి జిల్లాలో చర్చనీయాంశంగా మారాయి. విద్యుత్ అక్రమ వినియోగాన్ని అరికట్టి ప్రభుత్వ ఆదాయానికి రక్షణ కల్పించాల్సిన సమయంలో అధికారుల మధ్య సమన్వయ లోపాలు, విధి నిర్వహణలో జోక్యంపై వస్తున్న ఆరోపణలపై ఉన్నత స్థాయి విచారణ జరపాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. పటాన్‌చెరు రూరల్ సెక్షన్ పరిధిలోని ఇంద్రేశం గ్రామంలో ఉన్న గెలాక్సీ అపార్ట్‌మెంట్‌లో విద్యుత్ విజిలెన్స్ అధికారులు ఇటీవల తనిఖీలు నిర్వహించారు. అపార్ట్‌మెంట్‌లోని 24 ఫ్లాట్లకు విద్యుత్ సరఫరా చేసేందుకు విద్యుత్ శాఖ మూడు ఫేజ్‌ల డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్, ప్యానెల్ బోర్డును ఏర్పాటు చేసినట్లు గుర్తించారు. అయితే, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ సమర్పించకపోవడంతో ఫ్లాట్లకు వ్యక్తిగత విద్యుత్ మీటర్లు మంజూరు కాలేదని, నిర్మాణ సంస్థ పేరుతో ఒక తాత్కాలిక సర్వీస్ కనెక్షన్ మాత్రమే ఉన్నట్లు గుర్తించినట్లు సమాచారం. ఈ కనెక్షన్ ద్వారా అపార్ట్‌మెంట్‌కు విద్యుత్ సరఫరా జరుగుతున్న సమయంలో ప్యానెల్ బోర్డులోని బస్‌బార్‌కు కేబుల్ అనుసంధానించి, మీటరింగ్ వ్యవస్థను పక్కదారి పట్టించడం ద్వారా వాస్తవ విద్యుత్ వినియోగాన్ని నమోదు కాకుండా చేసినట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించినట్లు తెలిసింది. ఈ వ్యవహారంలో విద్యుత్ చోరీకి సంబంధించి రూ. 11,11,869 నష్టం అంచనా వేసి యజమానిపై కేసు నమోదు చేసినట్లు సమాచారం. విద్యుత్ చోరీ కేసుకు సంబంధించి విజిలెన్స్ అధికారులు తమ నివేదికను ఉన్నతాధికారుల పరిశీలనకు పంపినట్లు తెలిసింది. అయితే, విజిలెన్స్ అధికారులు తమ అనుమతి లేకుండా చర్యలు తీసుకోవద్దంటూ సంగారెడ్డి జిల్లా విద్యుత్ శాఖకు చెందిన కొందరు ఉన్నతాధికారులు ఒత్తిడి చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణలపై అధికారికంగా స్పష్టత రావాల్సి ఉంది. విద్యుత్ దొంగతనాల నిరోధానికి చేపట్టే తనిఖీల్లో సంబంధిత అధికారులు పూర్తి సహకారం అందించాలని ప్రజా సంఘాలు కోరుతున్నాయి. ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా, నిజాయితీగా విద్యుత్ బిల్లులు చెల్లించే వినియోగదారులకు అన్యాయం జరగకుండా అక్రమ విద్యుత్ వినియోగంపై నిష్పక్షపాతంగా చర్యలు తీసుకోవాలని పేర్కొంటున్నాయి. రాష్ట్రస్థాయి విచారణకు డిమాండ్ సంగారెడ్డి జిల్లాలో విజిలెన్స్ అధికారుల తనిఖీలకు అడ్డంకులు ఎదురయ్యాయనే ఆరోపణలపై టీజీఎస్‌పీడీసీఎల్ ఉన్నతాధికారులు సమగ్ర శాఖాపరమైన విచారణ చేపట్టాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఆరోపణల్లో వాస్తవాలు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కోరుతున్నాయి. విద్యుత్ దొంగతనాలను అరికట్టే అధికారులకు రాజకీయ, పరిపాలనా ఒత్తిళ్లు లేకుండా విధులు నిర్వహించే అవకాశం కల్పించాలని, విజిలెన్స్ దాడులు పారదర్శకంగా కొనసాగిస్తూ విద్యుత్ అక్రమ వినియోగానికి అడ్డుకట్ట వేయాలని ప్రజా సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

# స్క్రాప్ షాపు దోపిడీ కేసులో మరో నిందితుడి అరెస్ట్

**రూ.25 వేల నగదు, రెండు మొబైల్ ఫోన్ల దోపిడీ కేసులో పోలీసుల పురోగతి**




క్రైమ్ మిర్రర్, శంకర్‌పల్లి: శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫతేపూర్ వంతెన సమీపంలో జరిగిన స్క్రాప్ షాపు దోపిడీ కేసులో పోలీసులు మరో నిందితుడిని అరెస్టు చేశారు. ఈ కేసులో మహమ్మద్ అజహర్ ఉద్దీన్ (30)ను అక్టోబర్ 13న షాహీన్ నగర్ వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే ఈ కేసులో మహమ్మద్ రబ్బానీని అక్టోబర్ 9న అరెస్టు చేయగా, మరో నిందితుడు మహమ్మద్ సోహైల్ ఖురేషీ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

**కత్తితో బెదిరించి దోపిడీ**

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అక్టోబర్ 8, 2026న తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో ముగ్గురు వ్యక్తులు పాత స్క్రాప్ సామగ్రి విక్రయించే నెపంతో ఫతేపూర్ వంతెన సమీపంలోని స్క్రాప్ షాపులోకి ప్రవేశించారు. అనంతరం అక్కడ ఉన్నవారిని కత్తితో బెదిరించి రూ. 25 వేల నగదు, రెండు మొబైల్ ఫోన్లను బలవంతంగా దోచుకున్నారు. ఆ తర్వాత రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్ లేని నల్లటి హోండా యాక్టివా స్కూటర్‌పై అక్కడి నుంచి పరారయ్యారు.

**నిందితుడి వాంగ్మూలంతో కీలక వివరాలు**

ఈ కేసులో భాగంగా అరెస్టయిన మహమ్మద్ అజహర్ ఉద్దీన్ ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నట్లు, బాలాపూర్‌లోని షాహీన్ నగర్, సైఫ్ కాలనీకి చెందిన వ్యక్తిగా పోలీసులు వెల్లడించారు. పోలీసుల ప్రకారం, నేరంలో తన వాటాగా వచ్చిన రూ. 5,000ను వ్యక్తిగత ఖర్చుల కోసం వినియోగించినట్లు అతడు వాంగ్మూలంలో తెలిపాడు. మిగిలిన నగదు, మొబైల్ ఫోన్లు తన సహచరుడి వద్ద ఉన్నట్లు పేర్కొన్నాడు.

**పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం గాలింపు**

ఈ కేసులో మరో నిందితుడు మహమ్మద్ సోహైల్ ఖురేషీ కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. దోచుకున్న నగదు, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకునేందుకు దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించి శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 479/2026 కింద భారతీయ న్యాయ సంహిత బి. ఎన్.ఎస్ సెక్షన్లు 309(6), 3(5) ప్రకారం కేసు నమోదైంది.

**ఉన్నతాధికారుల పర్యవేక్షణలో దర్యాప్తు**

చేవెళ్ల ఏసీపీ బి. కిషన్ మార్గదర్శకత్వంలో, చేవెళ్ల జోన్ డీసీపీ యోగేష్ గౌతమ్, ఐపీఎస్ ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ కేసు దర్యాప్తు కొనసాగుతోంది. శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ జి. రుద్వీర్ కుమార్, చేవెళ్ల డివిజన్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ ఎల్. సమరం రెడ్డి ఆధ్వర్యంలో క్రైమ్ బృందం నిందితుడి అరెస్టులో కీలక పాత్ర పోషించింది. ఈ ఆపరేషన్‌లో ఏఎస్ఐ నాగిరెడ్డి, పోలీస్ కానిస్టేబుళ్లు నాగభూషణ్, యాదగిరి, సీపీఎస్ ఫ్యూచర్ సిటీ కమిషనరేట్‌కు చెందిన కానిస్టేబుల్ ప్రవీణ్ కుమార్, హోంగార్డు రమేష్ పాల్గొన్నారు. కేసును ఛేదించడంలో వేగంగా చర్యలు తీసుకున్న పోలీసు అధికారులను, సిబ్బందిని ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ ఉన్నతాధికారులు అభినందించారు.

# శంకర్‌పల్లి పీఏసీఎస్ డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన పర్వేద జనార్దన్ రెడ్డి

**పర్వేద సర్పంచ్ సురేందర్ గౌడ్ శంకర్ పల్లి మండలం సర్పంచుల సంఘం అధ్యక్షులు**

**క్రైమ్ మిర్రర్ శంకర్‌పల్లి:** శంకర్‌పల్లి మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) నూతన చైర్మన్‌గా బొల్లారం వెంకట్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయగా, డైరెక్టర్‌గా పర్వేద గ్రామానికి చెందిన జనార్దన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. శంకర్‌పల్లి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు, పర్వేద సర్పంచ్ సురేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నూతన చైర్మన్ బొల్లారం వెంకట్ రెడ్డితో పాటు డైరెక్టర్‌గా జనార్దన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు.

**పదవి కల్పించిన వారికి కృతజ్ఞతలు: డైరెక్టర్ జనార్దన్ రెడ్డి**

ఈ సందర్భంగా డైరెక్టర్ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ, తనకు పీఏసీఎస్ డైరెక్టర్‌గా అవకాశం కల్పించిన పర్వేద సర్పంచ్ సురేందర్ గౌడ్, నూతన చైర్మన్ బొల్లారం వెంకట్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, రైతుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

**రైతుల అభివృద్ధికి కృషి చేయాలి: సర్పంచ్ సురేందర్ గౌడ్**

ఈ సందర్భంగా పర్వేద సర్పంచ్ సురేందర్ గౌడ్ మాట్లాడుతూ, సహకార సంఘం ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు నూతన పాలకవర్గం కృషి చేయాలని ఆకాంక్షించారు. రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, వారి సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

**రైతులకు అందుబాటులో ఉంటాం: చైర్మన్ బొల్లారం వెంకట్ రెడ్డి**



పీఏసీఎస్ నూతన చైర్మన్ బొల్లారం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, తనకు చైర్మన్‌గా అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సంక్షేమం, సహకార సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తూ, రైతులకు అవసరమైన సేవలు అందించేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పర్వేద ఉపసర్పంచ్ సునీత వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు, శంకర్పల్లి మున్సిపల్ డైరెక్టర్లు చైర్మన్లు వైస్ చైర్మన్లు వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు వైస్ చైర్మన్లు  కౌన్సిలర్లు డైరెక్టర్లు మండల సర్పంచులు ప్రతి ఒక్కరు పాల్గొని డైరెక్టర్లకు చైర్మన్ లకు శుభాకాంక్షలు తెలిపారు

# నేరేడుచర్ల పీహెచ్‌సీని 100 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయాలి

**హుజూర్నగర్ నియోజక వర్గ బిఆర్ఎస్ నేత రాపోలు నవీన్ డిమాండ్**

**క్రైమ్ మిర్రర్, నేరేడుచర్ల:** నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 100 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయాలని బిఆర్ఎస్ హుజూర్ నగర్ నియోజకవర్గ నేత రాపోలు నవీన్ కుమార్ డిమాండ్ చేశారు.నేరేడుచర్ల ,పాలకవీడు, గరిడేపల్లి మండలాల ప్రజల సౌకర్యార్థం నేరేడుచర్లలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వంద పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయాలని మంగళవారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రముందు బిఆర్ఎస్ శ్రేణులతో మోకాళ్లపై నిలబడి నిరసన తెలియజేశారు.దశాబ్దాల కాలంగా నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నదని అందువల్ల జిల్లాకు చెందిన మంత్రి చొరవ చేసుకొని ఈ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేస్తే ప్రజలకు సౌకర్యార్థంగా ఉంటుందని అలాగే ఈసీజీ, టుడి ,ఎకో లాంటి మిషన్స్ డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయాలని పాముకాటు, తేలుకాటు, కుక్క కాటు లాంటి ప్రమాదకరమైన వాటికి మందులు అందుబాటులో ఉంచాలని 24 గంటల్లో డాక్టర్లు పర్యవేక్షణలో ఉండాలని కేవలం పగటిపూట మాత్రమే డాక్టర్లు సిబ్బంది అందుబాటులో ఉండి రాత్రిపూట ఎవరికీ ఏదైనా జరిగితే కేవలం వాచ్ మెన్ మాత్రమే అందుబాటులో ఉంటున్నాడని ఇది బాధాకరమని ప్రజల యొక్క అన్ని రకాల ఇబ్బందులను పరిశీలించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏరియా ఆసుపత్రిగా మార్చాలని అలాగే ఆసుపత్రి పరిధిలో జనరిక్ మెడికల్ షాపులు ఏర్పాటు చేయాలని



మెడికల్ మాఫియా వారు రెండు రూపాయల ట్యాబ్లెట్లను 25 రూపాయలకు విక్రయిస్తున్నారని కూలీ చేసుకుని జీవించే వారికి అంత ఖరీదు పెట్టి మందులు కొనలేరని జెనరిక్  మెడికల్ షాపులు అయితే అందరికీ అందుబాటులో మందులు దొరుకుతాయని జీవించే హక్కులు ప్రజలకు కల్పించాలని, ముఖ్యంగా దారిద్ర రేఖకు దిగువ జీవిస్తున్న బీసీ ,ఎస్సీ, ఎస్టీ మైనార్టీ వర్గాల వారికి అగ్రవర్ణాల లోని నిరుపేదలకు  తక్కువ ధరలో మందులు అందాలంటే జనరిక్ మెడికల్ షాపులను ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఆసుపత్రులలో ఏర్పాటుచేసి ప్రజలకు మేలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో తకెళ్ళ నాగార్జున ,మలిగిరెడ్డి అనిల్ రెడ్డి, అరే శ్రీకాంత్ పచ్చిపాల రమేష్ ,తమ్మిశెట్టి శివకుమార్,  షేక్ రియాజ్ తమ్మిశెట్టి నరేష్ మచ్చపోతుల కృష్ణ, నకిరేకంటి అభి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్షయ రహిత సమాజం – టీబీ ముక్త్ భారత్ లక్ష్యం

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** ఆయుష్మాన్ ఆరోగ్య శివిర్ లో వైద్య శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని బక్కహేమ్ల తండా గ్రామపంచాయితీ లో చాతి ఎక్సరే శిబిరాన్ని ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమంలో సిహెచ్ ఓ ఎల్. చరణ్ మాట్లాడుతూ.. క్షయవ్యాధిని త్వరగా గుర్తించి చికిత్స ప్రారంభించడం, 2030నాటికి దేశం మొత్తాన్ని క్షయవ్యాధి రహితంగా మార్చడం ఆయుష్మాన్ ఆరోగ్య శివిర్ లక్ష్యం అని తెలియజేశారు. రెండు వారాలకు మించి దగ్గు, బరువు కోల్పోవడం, తేమడలో రక్తజీరలు, రాత్రి వేళల్లో జ్వరం ఉన్నట్లయితే టీబీగా అనుమానించి వెంటనే పరీక్ష చేయించుకోవాల్సిందిగా కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా టీబీ పరీక్షలు నిర్వహించి మందులు అందించడం



జరుగుతుందని తెలిపారు. ఈరోజు ఎక్సరే శిబిరంలో 90మందికి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. సర్పంచ్ గుగులోత్ కృష్ణ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మనీషా, సీతారాం రెడ్డి, టీబీ కోఆర్డినేటర్ ప్రసాద్, టీబీ సూపర్ వైజర్ మాధవరెడ్డి,సత్యవతీ పంచాయతీ కార్యదర్శి సత్యవతీ, శాంత ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# 28 మంది లబ్ధిదారులకు రూ.28 లక్షల విలువైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ...

**ఎమ్మెల్యే కాలే యాదయ్య చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కుల అందజేత....**

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు అర్హులైన కుటుంబాలకు ఎంతో తోడ్పాటునందిస్తున్నాయని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శంకర్ పల్లి మండల ఎంపీడీవో కార్యాలయంలో శంకర్ పల్లి మండలం, మున్సిపాలిటీ పరిధిలోని లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను ఎమ్మెల్యే కాలే యాదయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం 28 మంది లబ్ధిదారులకు రూ.28,00,448 విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహం తల్లిదండ్రులకు ఆర్థిక భారంగా మారుతుందని, అలాంటి కుటుంబాలకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం ఈ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా పథకాలను అమలు చేయాలని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ శ్వేత పాండురంగారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ పవన్ కుమార్

**ఎల్బీనగర్ అక్టోబర్ 13 (క్రైమ్ మిర్రర్) :** కొత్తపేట డివిజన్ పరిధిలోని దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొలువుదీరిన శ్రీ దుర్గామాత అమ్మవారిని కొత్తపేట మాజీ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ మంగళవారం దర్శించుకుని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు, శివాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

